**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

ప్రచురణార్థం/ ప్రసారార్థం : **తేది : 14 మే, 2020.**

## బిల్డ్ ఏ.పి. మిషన్ పేరుతో భూముల అమ్మకాన్ని ఉపసంహరించుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు పథకాల కోసం ఈ–వేలం ద్వారా ప్రభుత్వ భూములను విక్రియాన్ని ఉపసంహరించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

విశాఖ, గుంటూరు జిల్లాల్లో 9 ప్రాంతాల్లో అత్యంత విలువైన భూములను ప్రభుత్వం ఈ–వేలం ద్వారా అమ్మాలని చూడడం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడమే. మున్సిపల్ కార్పొరేషన్, పోలీసు శాఖ, కార్మిక శాఖ, రెవెన్యూ శాఖ, ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కు చెందిన భూములను కూడా ప్రభుత్వం అమ్మకానికి పెట్టింది. ఈ చర్య ఇంతటితో ఆగక రానున్న రోజుల్లో మొత్తం విలువైన ప్రభుత్వ భూముల్ని రియల్ ఎస్టేట్‌గా మార్చడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ప్రజోపయోగానికి వినయోగించాల్సిన భూముల్ని ప్రయివేటు కంపెనీలకు కట్టబెట్టడం అభ్యంతరకరం. ఇళ్ళ స్థలాలకు, విద్యా, వైద్య రంగాలకు పట్టణాల్లో భూములు కొరతగా ఉండగా అమ్మకానికి పూనుకోవడం అభ్యంతరకరం. ఇది భవిష్యత్‌లో సామాజిక ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తుంది. అందువల్ల ప్రభుత్వం నిధుల సేకరణకు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలి. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలి. ప్రభుత్వ భూములు విక్రయించే ఆలోచనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.

**(వి.శ్రీనివాసరావు)** 

**(పేనుమల్లి మధు)**

రాష్ట్ర కార్యదర్శి